Print Email Clip Article Image View

Rate This Article

## స్థానికం

# సాంస్కృతిక పరిమళాలు





వేదికపై టీఎస్ఆర్, సినారె, అక్కినేని, అరుణ, కాంతారావు...





సిటీబ్యూరో, న్యూస్‌లైన్:

తెలుగు సంస్కృతి ఔన్నత్యాన్ని దేశవిదేశాల్లో విస్తరింపచేయడానికి 'నెల నెలా సాంస్కృతిక పరిమళాలు' కార్యక్రమాలను ప్రారంభించిన టి.సుబ్బిరామిరెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర మంత్రి డీకే అరుణ అన్నారు. టీఎస్ఆర్ లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన 'సంగీత నృత్య కళాకదంబం' అదరహో అనిపించింది. ఇందులో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు.

'డబ్బు అందరికీ ఉంటుంది. వాటిని కళలకు ఉపయోగించడానికి తక్కువ మంది ముందుకొస్తారు. అలాంటి వారిలో సుబ్బిరామిరెడ్డి ముందు వరుసలో ఉంటారు' అని వెటరన్ నటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారు. మద్రాసు, బెంగళూరులో ఉన్న తెలుగు వారికోసం ఆయా ప్రాంతాల్లో కూడా 'టీఎస్ఆర్ లలిత కళాపరిషత్'లను త్వరలో ప్రారంభిస్తానని ఎంపీ టి.సుబ్బరామిరెడ్డి చెప్పారు. ప్రతి జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఆడిటోరియాలను నిర్మించి, వాటిని ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలని సూచించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయులు రచించిన 'అముక్త మాల్యద' ప్రబంధంలోని 'గోదాదేవి కల్యాణం' కథను భరత నాట్యం ద్వారా ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. కె.రామాచారి లలిత సంగీత విభావరి అలరించింది. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి, సాంస్కృతిక మండలి చైర్మన్ ఆర్వీ రమణమూర్తి పాల్గొన్నారు.